# గీతల వెనుక రాత

'అవును, ఆ రంగు చూస్తేనే తెలు స్తోంది' అన్నాడు రమణారావు.

హనుమంతరావుకి కుతూహలం ఎక్కు వైంది. ఆదిశేషయ్య మళ్ళీ అరచేయిమీద దృష్టి నిలిపాడు.

'మీరు స్టూడెంట్స్ కదూ'

'అవునండి'

'మీ చదువుకేం ఆటంకం ఉండదు. సాఫీగా సాగిపోతుంది. ఫస్ట్లన పాసౌతారు. తర్వాత మంచి ఉద్యోగం ఉంది. మంచి అదృష్టవంతులు. ఎప్పుడూ మీ చేతిలో డబ్బు గలగలాడుతూ ఉంటుంది. మీ పెళ్ళి మీ ఇరవై ఆరో ఏట' అన్నాడు ఆదిశేషయ్య.

హనుమంతరావు యువతివేపు చూశాడు. కళ్ళతో నవ్వుతోందామె.

'అంతా బాగానే ఉంది. కానీ...'

'ఏమిటండీ?' గాభరాపడ్డాడు హను మంతరావు.

యువతి చెవులు రిక్కించింది.

'మీరు లైఫ్ బాగా ఎంజాయ్ చేస్తారు. కానీ మీ స్పాన్ ఆఫ్ లైఫ్ తక్కువ. అంటే మీ జీవితకాలం తక్కువ. నలభై రెండో ఏట మీకు బ్రెయిన్ డిసీస్ వస్తుంది' ... హను మంతరావుకు మాటలు వినిపించటం లేదు. 'ఇదేమిటి ? తనకు నలభై ఏళ్ళకే నూరేళ్ళూ నిండుతాయా? అయినా ఇతను చెప్పిందంతా నిజమేనని నమ్మకమేమిటి? ఏమో...నిజమయినా కావచ్చును'

యువతి జాలిగా చూసిందతనివేపు.

ఆదిశేషయ్య రమణారావుతో అంటు న్నాడు 'ఈ గీత చూశారా నా చేతిలో జీవితరేఖ జార్రిపోతులా ఉంది. ఎంత పొడుగో చూశారు కదా. నూరేళ్ళకు పైనుంది నా ఆయుష్షు. మీచేయివ్వండి చూద్దాం. మీదీ ఎక్కువలేదు మహా ఉంటే అరవై.'

చేయి వెనక్కు తీసుకున్నాడు రమణా రావు. మళ్ళీ మాట్లాడలేదతను.

అరగంట తర్వాత రైలు మళ్ళీ ఒక చోట ఆగింది. అది మీల్స్ స్టేషను. అందరూ భోజనాలకు దిగెళ్ళారు.

హనుమంతరావు మనసులో ఆలోచనలు వచ్చుకొన్నాయి. 'తను ఎంతోకాలం బతకా లనుకొన్నాడు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసు కొని నూరేళ్ళు బతకాలనుకొన్నాడు. కానీ ... నలభై రెండేళ్ళకే తన ఆయుషు అయిపోతుందా?'

పదిహేను నిముషాలు గడిచాయి.

ఆదిశేషయ్య వచ్చాడు. 'మీరు భోజనాని కెళ్ళలేదా?'

'అబ్బే ఆకలిగా లేదు' హనుమంతరావు నిర్లిప్తంగా జవాబిచ్చాడు.

ఆదిశేషయ్య వెనక రమణారావు వచ్చాడు. అతని వెనకాలే ఆ యువతి: ముసలి దంపతులు ఎప్పుడో నిదరలోకి జారుకున్నారు.

రమణారావు పైనెక్కి పడుకున్నాడు. ఆదిశేషయ్య మధ్య బెర్తుమీద పడు కున్నాడు.

యువతిది పై బెర్తు కామోసు. పైకి వెళ్ళడానికి తంటాలు పడ్తుంది.

కిటికీమీద కాలుపెట్టి మరోకాలు బెర్తుమీద పెట్టింది. కుచ్చిళ్ళు మోకాలి దాకా తొలిగాయి.

క్షణకాలం హనుమంతరావు మతి పట్టాలు తప్పింది. రైలు బయలుదేరింది. మళ్ళీ ఆలోచనలు మనసుమీద దాడి చేశాయి.

క్షణంసేపు ఆ యువతి అందం మరు క్షణం, నలభై ఏళ్ళతో పరిసమాప్తి అయే జీవితం.

ఆలోచనలతో ఎప్పుడో నిదరపట్టే సింది హనుమంతరావుకి.

* * *

మెలుకువ వచ్చింది హనుమంతరావుకి.

లైట్లు ఆరిపోయాయి. చీకటి చిక్క బడింది. రేడియం డయల్ గడియారంలోకి చూశాడు. ఒంటిగంటయినట్టు సూచి స్తోంది.

'అమ్మా...' చిన్నగా కేక.

'ఎవరు ?' పైకి చూశాడు హనుమంత రావు. పైన పడుకున్న యువతి కాబోలు. 'నేను' అంది మెల్లిగా.

లేచి నిలబడ్డాడు హనుమంతరావు. 'ఏం జరిగింది.'

'ఏం లేదు...ఏం జరగలేదు.' తడబడు తున్నట్టుగా ఉంది యువతి కంఠం.

'చెప్పం దేంజరిగిందో.'

'ఏం లేదండి.' క్రిందకి దిగింది. ఆమె ఒణుకుతూ ఉన్నట్టు కనిపెట్టాడు హనుమంతరావు. ఆయాస పడుతున్నట్టు వినిపిస్తోంది. 'ఏమో జరిగుంటుంది. అందుకే ఆమె అంతగా భయపడ్తోంది. ఎందుకై ఉంటుంది?' ఆలోచిస్తున్నాడు హనుమంతరావు,

'భయపడుతున్నారు మీరు' అన్నాడు.

'అవును ' తల వూపింది'

'ఎందుకు ?' అడిగాడు.

జవాబు లేదు.

'కల వచ్చిందా ?'

'అవును, భయంకరమయిన కల రైలు ఢీకొన్నట్టూ మనమంతా చలిగిపోయి నట్టూ...అబ్బ...' వణికిందామె స్వరం.

'భయపడకండి. ఏం జరగదు...' కూర్చుంది. వాటర్‌బాటిల్లోంచి నీళ్ళు యిచ్చాడు. 'తాగండి.'

తాగిందామె. 'థాంక్స్' సర్దుకుందామె.

'నో మెన్షన్...మీపేరు—?'

'గీత.'

రైలు 'ఉన్నట్టుండి పెద్దగా కూత పెట్టింది. 'అమ్మా...' భయపడిపోయిం దామె. ఎదురుగా ఉన్న హనుమంతరావు గనక పట్టుకోక పోయినట్టయితే పడి పోయేదాయువతి. హనుమంతరావుపై వాలి పోయిందామె. అతన్ని గట్టిగా చుట్టేసు కుంది. వణుకుతోంది.

హనుమంతరావుకీ అనుభవం కొత్తగ వింతగా ఉంది. ఒళ్ళు మెత్తగా తగ ల్తోంటే నడుంచుట్టూ ఉన్న చేతిని మరింత బిగించాడు.

పెద్ద శబ్దం. చెవులు చిల్లులు పడేలా భయంకరమయిన శబ్దం.

హనుమంతరావుకు మెలుకువ వచ్చింది, 'ఇదంతా కలేనన్నమాట' అన్న ఆలోచన అతని మనసులోకి రాక మునుపే కంపార్ట్ మెంట్ క్రిందకి దొర్లిపోతోంది.

హాహాకారాలు.

ఏడుపులు.

అరుపులు.

పెడబొబ్బలు

ప్రతిధ్వనించాయి. ఆ నిశ్శబ్ద నిశీధిలో

భయంకరమైన వాతావరణం ఏర్పడింది.

అన్నీ లీలగా వినిపిస్తున్నాయి హనుమంతరావుకి. పెట్టెతోబాటు అతనూ దొర్లుతున్నాడు.

తల మీద ఏదో పెట్టె పడింది గట్టిగా దెబ్బ తగిలింది. అతనికి స్పృహ తప్పింది.

*　　*　　*

కళ్ళు తెరిచాడు హనుమంతరావు తెల్లగా కనిపిస్తోందంతా. తల బరువుగ ఉంది. కట్లు కట్టారు. 'తను బతికే ఉన్నాడు.'

తెల్లబట్టలేసుకున్న నర్సులు హడావిడిగా తిరుగుతున్నారు.

ఆస్పత్రిలో ఉన్నట్లు తెలుసుకున్నాడు. 'ఏం జరిగింది? ఎలా వచ్చాడు?' అంతా లీలగా గుర్తుకొస్తోంది.

చుట్టూ కలయ చూశాడు. ఎంత భయంకర దృశ్యం. ఆస్పత్రి నిండా మంచాలు. మంచాల నిండా మనుషులు వాళ్ళందరికీ గాయాలు చిన్నవీ, పెద్దవీ

ఎడం వేపుకి తల తిప్పాడు.

ఎవరో ? ఆ దురదృష్టవంతుడు ముఖం కనిపించకుండా. అంతా బాండేజ్ కట్టారు. శరీరంనిండా కట్లు. చుట్టూ పది మంది డాక్టర్లు.

కుడిచేతిని చాచి పడుకున్నాడు గుప్పిట మూసుకో లేదు. అరచేయి కనిపిస్తోంది అందులో పొడుగాటి జీవితరేఖ కనిపిస్తోంది.

కొంపతీసి ఆదిశేషయ్య కాదు కదా?

'ఛ...అతనెలా అవుతాడు ... కాదు ... ఆదిశేషయ్య వందేళ్ళు బతుకుతాడు...'

డాక్టర్లు పెదవి విరిచారు. తెల్లగుడ్డ అతని మొహం నిండుగా కప్పారు

'డెత్ లిస్ట్‌లో యితని పేరు చేర్చండి ఆదిశేషయ్య. బెంగళూరు' డాక్టర్లు కదిలిపోయారు.


ఎవరో అది రాసుకున్నారు.

ఎందుకిలా జరిగిపోయింది???

ఆదిశేషయ్య చేతిలో చెదిరిపోతులా ఉన్న గీత వెర్రిగా చూస్తోంది.

గీతల వెనక రాత ఆ గీతా రచయిత భగవానుడికే ఎరుక. ●


ఫాయిదా చెల్లింపు పగలిన వెంటు
రు. 10 కట్టి ట్రాన్సిస్టర్ పొందండి !




"నేషనల్ 70" సరికొత్త జపాను మోడల్ ఆకర్షణీయమైనది, నాణ్యమైనది. డయల్‌లైట్‌గల ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్. ప్రతి గ్రామానికి పెట్టెకానికి పంపగలం. తీరవడండి.

WRITE YOUR LETTER TODAY
MUSIC & SOUND (N)
P BOX 1576, DELHI-6



ఉచితము : ఉచితము :

# తెల్ల మచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

**Western India Co., (V.N.)**
P.O. Katri Sarai (Gaya)



# సువాసనలు వెదజల్లే, మీకు సొగసు సమకూర్చే పామోలీవ్ లవెండర్ టాల్క్

మీకు నచ్చే సువాసనలు మీ కోసం తిరిగి సృష్టించబడ్డాయి ! ప్రపంచ సౌందర్య కేంద్రాలనుంచి. గతంలో సులభంగా దిగుమతి అయ్యే సువాసనల గురించి మీరు ఇక కలలు గంటూ కూర్చోనక్కర్లేదు ఈ నాడు పామోలీవ్ లవండర్ టాల్క్‌తో, దానిలో కలసిన సువాసనలతో మిమ్మల్ని ముంచెత్తుకో గలరు. పామోలీవ్ లవండర్‌ను వళ్ళంతా జల్లుకొని సొగసుగా వుండండి.

పామోలీవ్ లవెండర్ టాల్క్‌తో ఎప్పుడూ తాజాగా పరిమళ లావణ్యంగా వుండండి




ఇంకా, పామోలీవ్ టాల్క్ డీలక్స్ 17 మనోహరమైన సువాసనలు కలిగి ఉన్నది